# "నమస్కారం డాక్టర్!"

## రవ్వల ముక్కుపుడక తప్ప ఆ మొహంలో వెలుగే లేదు-నల్లటి మబ్బు మూసివేసిన చందమామలా వుంది.



పి. సత్యవతి

బ్యాగ్ లో నుంచి ఉత్తరం తీసి యిచ్చింది. నా స్నేహితురాలు శ్యామల వ్రాసిన ఉత్తరం- ఈ పేషెంటు తనకి దగ్గర బంధువనీ, జాగ్రత్తగా చూడాలనీ.

"ఏమిటి మీ బాధ?"

"ఆకలి వుండదు డాక్టర్ గారూ- అసలు కంచం చూస్తేనే అసహ్యంగా వుంటుంది. ఎప్పుడూ తలనొప్పి. నిద్రపట్టదు. వికారంగా వాంతి వచ్చేలా వుంటుంది."

"సెట్ పరీక్ష చేయించుకున్నారా?"

"అన్నీ అయ్యేయి. అందులో ఏమీ లేదండీ. శ్యామల బలవంతాన పంపింది."

పాత ప్రిస్క్రిప్షన్లు, రిపోర్టులు అన్నీ నా ముందు పెట్టింది. ఆవిడకి రావడం యిష్టం లేదన్నమాట. జబ్బేమీ కనిపించడం లేదు నిజంగానే!

ఏమిటి మరి సమస్య! మానసిక మేమో!

"మీ వారేం చేస్తారు?"

"బిజినెస్."

"పిల్లలెందరు?"

"ఇద్దరు."

"బిజినెస్ బావుందా?"

"చాలా బావుందండీ!"

"మీ రేదైనా ఉద్యోగం చేస్తున్నారా?"

"ఏమీ లేదు. నా కెందుకు?" విసుక్కున్నట్టుగా అంది.

ఎందుకీ చచ్చు ప్రశ్నలు. చేతనైతే మందులు చెప్పు- లేకపోతే పంపించెయ్. అన్నట్టు చూసింది. భోజనం అరగడానికో మందు, తల నొప్పికో టాబ్లెట్, కడుపులో వికార పెటినప్పుడు చప్పరించడానికో బిళ్ళ. బలానికి టానిక్కు. ఇలా ఎన్నైనా వ్రాసి యివ్వచ్చు. ఎన్ని సార్లైనా రమ్మన వచ్చు. చుట్టూ తిప్పుకోవచ్చు. కానీ- ఆవిడని అలా చేయలేను నేను.

పేషెంట్లెవరూ వస్తూనే తమ కష్ట సుఖాలు డాక్టర్ తో వెళ్ళబోసుకోరు. డాక్టర్ కొంచెం చనువిస్తే- కుతూహలం కనబరిస్తే ఎవరో కొందరు చెబుతారు. అదయినా అందరికీ చెప్పరు- తమ కుటుంబ డాక్టర్లకి, ఎక్కువ సాన్నిహిత్యం వుంటే తప్ప. ఏవో రెండు మందులు వ్రాసిచ్చి "రేపోసారి రండి-" అని పంపేశాను. ఆవిడ వెళ్ళిపోయింది.

పదినిమిషాలకి శ్యామలే వచ్చింది- "మీ బంధువుకి జబ్బేం లేనట్లుంది—" అన్నాను.

"వాళ్ళాయన తిరుగుతాడు. అతన్నే కావాలని ఆవిడ చేసుకుంది. పెళ్ళికి ముందు అతని గుణగణాలీవిడకి తెలీవు— బిట్టర్ డిసప్పాయింట్ మెంట్ అన్నమాట. దాంతో చాలా చిరాకుపడిపోతోంది. తిండి తినదు. ఎప్పుడూ ఆలోచిస్తూంటుంది.

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

మా
పాఠకలోకానికి
రచయితలు
రచయిత్రులు
కార్టూనిస్టులు
చిత్రకారులు
కవులు
ప్రకటన కర్తలు
ఏజెంట్ మహాశయులకు

1980 నాటి
దీపావళి
శుభాకాంక్షలు!



విసుగు పుట్టినప్పుడు చేతిలోవున్న వస్తువుని కసిగా నేలకేసి బాదేస్తుంది.

నీరసం తగ్గితే చిరాకు తగ్గుతుందేమో నని- బలానికి మందు లిస్తానని పంపేను."

"నీరసం తగ్గితే చిరాకు తగ్గుతుంది. చిరాకు తగ్గితే నీరసం తగ్గుతుంది. ఏది ముందు ఏది తరువాత!" ఇద్దరం నవ్వుతుండగా తలుపు తెరచుకుని వచ్చింది రాజ్యం.


రాజ్యాన్ని చూపి చాలా రోజులైంది.

గడిచిపోతాయి రోజులు."

"జ్వరమా!"

"భోజనం దగ్గర రోగా లెందుకులే బాబూ. నా కసహ్యం. పద నేనూ తిన లేదు."

రాజ్యం కొంచెం నల్లబడింది. చిక్కిపోయింది కూడా. చిట్టి పొట్టి రుగ్మతలని రాజ్యం అసలు లెక్క చెయ్యదు. మందు వేసుకోడం అంటే చాలా బద్ధకం. కోర్సు మొత్తం ఎప్పుడూ వాడదు. ఎంత అనారోగ్యంగావున్నా పడక పెట్టదు. నేనే ఎప్పు



# ఒక రాజ్యం కథ

పి. సత్యవతి

"ఏం కథ"

"కూర్చోవోయ్ చెబుతాను." రాజ్యం కర్చీఫ్‌తో చెమట తుడుచుకుంటూ కూర్చుంది. "పైకి పద. ఆకలితో చచ్చిపోతున్నాను. కాస్త ముందు రాకపోతివి మంచి కాలక్షేపం అయ్యేది." నేను ప్లేట్ తీసుకుని మెట్లు ఎక్కుతూంటే రాజ్యం నా వెనకాలే వచ్చింది.

"అలా వున్నావేం? అవునే. జబ్బులొస్తేనే కదా మేం జ్ఞాపకం వచ్చేది."

"నువ్వు డాక్టర్‌వి. కనుక బిజీగా వుంటావు. నేను ఏమీ కాకపోయినా బిజీగానే వుంటాను. ఏమిటో- ఒక్కోసారి అలా

డైనా విటమిన్లు వాడమని చెపుంటాను.

"మనం తినే తిండిలో లేవా! ఇంకా అవన్నీ ఎవరు మింగుతారు లెద్దూ!" అంటుంది అసలు తనంతట తను ఎప్పుడూ నా దగ్గరకు రాదు. ఆయనే

# మా సందు

మా సందు వంకర టింకరగా వుంటుంది.
ఎన్నో యుగాల క్రిందట ఏదో గమ్యం కోసం అన్వేషిస్తూ
అటూ యిటూ పరిగెత్తి గట్టూ పోలేక
ఆగిపోయినట్లు కనిపిస్తుంది.

ఇరువంకలా యెత్తుగా లేచిన మేడల మధ్యనుంచి
నీలాకాశం చింపిన పీలికలాగా కనబడితే
"అదుగో వినువీధిలో మా సోదరి" అనుకుంటుంది.
పొద్దు నడినెత్తికి వచ్చినప్పుడు కొన్ని క్షణాలపాటు
సూర్యస్పర్శకు పులకించి "ఇది నిజమేనా ?" అనుకుంటూ
ఆశ్చర్యంలో మునిగిపోతుంది మా సందు.

ఆషాఢ మేఘాలు అలుముకున్నప్పుడు సూర్యరశ్మి అసలే సోకదు.
అడుగులు జారిపోతూ గొడుగులు ఢీ కొంటూ జనం కదులుతారు అటూ యిటూ
గొట్టాలలోంచి నీళ్ళు ధన ధనా పడుతూ వీధిమీద చరుస్తూ వేధించినప్పుడు
ఎవరో పైనుంచి యెగతాళి చేస్తున్నారనుకుంటుంది మా సందు.

వసంత సమీరం తప్పతాగి మైకమెక్కినట్లు
తూలుతూ సోలుతూ గంతులు వేస్తుంటే.
రాలిన ఆకులూ, కాగితపు ముక్కలూ ధూళిలో గిరగిర తిరుగుతుంటే
"ఏమిటీ ఉన్మత్త తాండవం! పైనుంచి చూసే వేలుపులకు వెర్రి యెక్కిందా!"
అనుకుంటూ చికాకుపడుతుంది
చెలరేగిన చిందర వందర గందరగోళాన్ని సహించలేని మా సందు.

కాని ప్రతి దినమూ కుడి ఎడమల నిలిచిన యిళ్ళలోంచి
కూరల తొక్కలూ, విస్తరాకులూ, బూడిద పోగులూ,
కుళ్ళిన పళ్ళూ, చచ్చిన ఎలుకలూ విసిరి వేస్తున్నప్పుడు
చెత్తా చెదారం పోగులు, గుట్టలుగా పెరుగుతున్నప్పుడూ కిమ్మనకుండా భరిస్తుంది.
"ఏమిటీ అన్యాయం ?" అని ఒక్క మాటుకూడా ప్రశ్నించదు.
సందులోవున్న ప్రతిరాయీ తనదే అప్పుడప్పుడు ఆ
రాళ్ళమధ్యనుంచి పచ్చటి గడ్డిపరక తొంగిచూస్తూ పలకరించింది అదిచూసి విస్మయంతో
అనుకుంటుంది.
"ఈ నిష్ఠుర లోకంలోకి ఎల్లా అడుగుపెట్టగలిగిందీ ఈ శ్యామల తృణాంకురం ?"

హేమంత కాంతిలో ఇసుకతిన్నెలలా నిలిచిన భవనాలు
ప్రభాత వేళ నిద్రమేల్కొన్ని అపూర్వశోభతో మెరిసిపోతున్నప్పుడు
"ఈ భవనాల వెనుకన ఏదో తెలియరాని రహస్యం ఎక్కడో దాగివుంది !"
అనుకుంటుంది మా సందు.

కాని కాలం సాగిపోతుంది. ఇళ్ళలో కలకలం. బజారునుంచి బుట్టలతో సరుకులు
ఎడమచేతో నడుములకు అదుముకుంటూ
కుడిచేతులను విలాసంగా కదుపుతూ మోసుకు వస్తున్నారు పనిపిల్లలు.
వంటిళ్ళనుంచి వచ్చే వింత వాసనలతోనూ, నల్లని పొగతోనూ
పరిసరం నిండిపోతోంది. అప్పుడు మా సందు తన నిజ స్వరూపాన్ని గుర్తించుకో
గలుగుతుంది
ఇరుకుదారీ, క్రిక్కిరిసిన ఇళ్ళూ, గుట్టలుగా పేరుకుపోయే చెత్తపోగులూ—
ఇవే ఇవే నావి అనుకుంటుంది మా సందు.

అనువాదం : అమరేంద్ర

రచన : రవీంద్రనాథ్ టాగోర్

కోప్పడి వెంటబెట్టుకొస్తుంటాడు ఏదైనా పనుంటే. ఇప్పుడాయన వూళ్ళో వుండి వుండడు.

"మీ ఆయన లేడు కాబోలు- టూర్ వెళ్ళేడా!" రాజ్యం మొహం వెలిగింది- ఆయన గొప్పతనాన్ని నేను గుర్తించి నందుకు. అలాంటి గొప్ప మొగుణ్ణి కలిగి వున్నందుకు.

"అవును- ఇరవై రోజులాగా- టూర్ వెళ్ళి. ఈ సారి చాలా పెద్దటూర్ ఫేస్ రీజినల్ కాన్ఫరెన్స్-"

"రేపొస్తున్నాడు కాబోలు- ఇలా వుంటే కోప్పడతాడని పరిగెత్తుకొచ్చేవు-"

"నీ తెలివికి జోహార్లు--"

రాజ్యం అన్నం కూడా సరిగా తినడం లేదు- "నువ్వు ఎలా వున్నా మీ ఆయనకి రంభలాగే వుంటావు- అందుకని చిక్కే ప్రయత్నాలు చెయ్యకు-" అన్నాను.

"నా సంగతి తెలుసుగా! అలాంటిదేం లేదు. ఎందుకో భోజనం సయించడం లేదు." అంది.

భోజనం తరువాత ఇద్దరం క్యాలెండర్లని వెనక్కి తిప్పి ఎన్నో సంవత్సరాల వెనక్కి, మా వూరి జడ్. పి. స్కూల్లోకి, కాలువ గట్టు దగ్గరకి, మామిడి తోటలోకి, బలికట్టుమీదకి- శ్రావణ మంగళవారం పేరంటాలోకి- ఇంకా ఇంకా వెనక్కి- ముందుకీ- వెళ్ళి, వచ్చి నాలుగ్గంటల కాలాన్ని నాలుగు సెకండ్లుగా గడిపినాక.

"టీ" పుచ్చుకుని చెప్పింది రాజ్యం-

ఆడవాళ్ళ కొచ్చే కొన్ని జబ్బులంటే తనకి పరమ రోతట. వాటిని గురించి చెప్పాలంటే ఏడుపొస్తుందట. తన కెప్పుడూ అలాంటివి రాలేదట.

ఇరవై రోజుల తరువాత వాళ్ళాయన వస్తూంటే బోలెడు ఏర్పాట్లు చెయ్యాలట. ఆయన నిన్న సాయంత్రం బెంగుళూరు నుంచి ఫోను చేసేడట. మొన్న మధ్యాహ్నం అరగంట మాట్లాడేడట. ఇవ్వాళ ఇంతసేపూ ఫోన్ కోసమే కూర్చుని వుండిపోయిందట. అతను లేనిదే ఏమీ తోచడం లేదట దాని హీరో వర్షిప్‌కి కొంచెం ఆశ్చర్యపడుతూనే విన్నాను.

"రేపు సాయంత్రం అతనొచ్చేసరికి ఈ చికాకులు, నలతలు లేకుండా, ఆరోగ్యంగా వుండి స్వాగతం పలకాలి అది నా బాధ్యత."

"మరి ఇన్నాళ్ళూ ఎందుకు రాలేదు."

"అశ్రద్ధ చేసేనమ్మా తల్లీ. క్షమించు."

ఇద్దరం క్రిందికి వచ్చేం.

"రాజ్యం నీ కంప్లయింట్స్ అన్నీ దాచుకోకుండా చెప్పాలి."

"అలాగయితే నీ దగ్గరకెందుకు వస్తాను." రాజ్యం చెబుతోంది. నాకు వింటుంటే కొంచెం ఆశ్చర్యం అనిపించింది. ఫోన్ డయల్ చేస్తూంటే అడిగింది

"ఎక్కడికి చేస్తున్నావు?" అని

"నీకు యిప్పుడు బ్లడ్ టెస్ట్ చెయ్యాలి. మన రంగా లేడూ. యిప్పుడు లేట్ పెట్టేసి వెనకవీధిలో అతన్ని వచ్చి బ్లడ్ తీసుకు వెళ్ళమని చెప్తున్నాను"

"ఈ కొంచానికి అంత కంగారెందుకు. ఏవో టాబ్లెట్లు రాసిమా క్విక్ రిలీఫ్‌కి."

"అవీ యిస్తాను. ఇది చాలా అవసరం"

రంగా వచ్చేడు.

రాజ్యానికి వి. డి. ఆర్. ఎల్. టెస్ట్ చెయ్యాలని చెప్పేను రంగా ఉలిక్కిపడ్డాడు.

దాన్ని కప్పిపుచ్చుకుని వెళ్ళిపోయేడు.

"రేపు ప్రొద్దున రా రాజ్యం. రిపోర్ట్‌ని బట్టి ట్రీట్‌మెంటు"

అంత వరకూ నేను మొహం చూడలేదు రాజ్యం మొహం ఎర్రగా కంది పోయింది

"సో టెంపరేచర్. వొళ్ళు నెప్పులు తగడానికి టేబ్లెట్స్ వ్రాసున్నాను"

"అసలు ఇవ్వాళ ఇక్కడికి రావడం నాదే తప్పు" రాజ్యం విసురుగా హ్యాండ్ బ్యాగ్ భుజాని తగిలించుకుని కుర్చీలో నుంచి లేచింది

నేను తెల్లబోయేను.


"నీకు బుర్ర పనిచేయటం లేదు. నువ్వు రంగాకి చెప్పిందేమిటో నాకు తెలీదనుకోకు. అసలలాంటి సందేహం నీకెందుకు రావాలి."

"ఇందులో అవమానం ఏం లేదు రాజ్యం. సరియైన డయోగ్నసిస్ లేకుండా"

"ఏమిటి డయోగ్నసిస్. నా గురించి నీకు తెలుసు. మా ఆయన గురించి నాకు తెలుసు. నాకు పెళ్ళయి పదిహేనేళ్ళయింది. ఆయన్ని .... ఆయన్ని ...." రాజ్యం కళ్ళలో నీళ్ళొచ్చేయి. "నీ మందులు వొద్దు ఏం వొద్దు. రంగా ఏమనుకుంటాడు.... మా ఆయనకి తెలిస్తే ఏమనుకుంటారు!"

"ఇప్పుడు నేను నీ జబ్బు ఖాయం చెయ్యలేదుగా రాజ్యం! ఆవేశపడకు. సింప్టమ్స్ అలా వున్నాయి అంతే."

"సరే కానియ్. కానీ, ఆ టెస్ట్‌లో నెగిటివ్ వచ్చినప్పుడు నువ్వు మా యింటికి వచ్చి ఆయనముందు నాకు అపాలజీ యివ్వాలి తెలిసిందా!" విసవిసా వెళ్ళిపోయింది రాజ్యం. నేను బొమ్మలా కూర్చున్నాను కుర్చీలో రాజ్యం సుస్తీ యేమిటో నా కర్థం కాకపోలేదు కన్‌ఫర్మ్ చేసుకోడానికి నెత్తురు పరీక్షకి పంపించేను.



అందుకే పేషంట్ల యెదుట వాళ్ళ జబ్బుని గురించి మాట్లాడకూడదు. రాజ్యం తెలివైంది. చదువుకున్నదీ- ఆలోచించగలదీ అనుకున్నాను కానీ యింత సెన్సిటివ్ అనీ, సెంటిమెంటల్ అనీ అనుకోలేక పోయేను. అవును. రాజ్యం నిర్మించుకున్న ఊహాసౌధాన్ని పడగొట్టడం ఎంత తప్పు!

* * *

"రండి రండి డాక్టర్‌గారూ. చాలా కాలానికి వచ్చారు." తెల్లని లక్నో లాల్చీ, ఇంకా తెల్లని గాక్నో దోవతి కట్టుకుని ఈజీ చైర్‌లో పడుకున్న 'రాజ్యం వాళ్ళాయన' లేచి నిలబడి ఆహ్వానించాడు. ఆయన పేరు రామారావో, కృష్ణారావో బాగా గుర్తులేదు కానీ, అందరూ రాజ్యం వాళ్ళాయన అనే అంటారు. మంచి ఘుమఘుమలాడే సబ్బుతో స్నానం చేసి, వొళ్ళంతా పౌడరు పట్టించుకుని, ట్రిమ్‌గా తయారై వున్నాడు. అప్పుడే వూరునుంచి వచ్చి స్నానం చేసిన ఫ్రెష్‌నెస్.

వంట ఇంట్లో మంచి మసాలా వాసనలు వరండాలో కొస్తున్నాయి. ఇలు అద్దంలా వుంది. గుమ్మం తెరలు, కిటికీ పరదాలు అన్నీ శుభ్రంగా వున్నాయి.

"రాజ్యం ఎవరొచ్చారో చూడు." అంటూ ఇంట్లోకి కేకేసేడు రాజ్యం వాళ్లాయన. రాజ్యం గబగబ వచ్చింది. తలంటి పోసుకుంది కాబోలు జుత్తు వదిలేసి [illegible]కి రబ్బరు బ్యాండ్ వేసింది. మంచి జరీ చీరె కట్టింది.

### ఔను నిజం !

పదిమంది ఫొటోగ్రాఫర్లు ఆధునిక సాధనాలతో జలస్తంభన చేసి ప్రత్యేకమైన లెన్సులు అమర్చిన కెమెరాలతో 'జాకి బినాసిస్' నగ్నంగా సూర్యస్నానం చేస్తున్న దృశ్యాలను ఫొటోలు తీయగా, ఒక ఇటాలియన్ పత్రిక 35 వేల పౌండు యిచ్చి ఆ నగ్న చిత్రాలను ప్రత్యేకంగా ప్రచురించింది.

"ఓ, నువ్వా!" అని ఓ క్షణం కనుబొమలు చిట్లించి, "రావోయ్ డాక్టర్. గారెలొండుతున్నా- వంట ఇంట్లో కూర్చుందాం-" అంది.

"నీకు అపాలజీ చెబుదామని వచ్చేను."

రాజ్యం మొహం గర్వంతో మెరుసుండడం తెలుస్తూనే వుంది.

'వస్తావు- రాకేం చేస్తావు! మా ఆయనలాంటి భార్యా విధేయుణి- ఏకపత్నీ వ్రతుడిని అవమానించావంటే— ఆ పాపం ఊర్కే-పోతుందా! ఇకనుంచైనా వొళ్ళు దగ్గర పెట్టుకుని ఎవరితో, ఎలా ప్రవర్తించాలో అలా ప్రవర్తించు-' అన్న సందేశాన్నంతా ఒక్క చూపులో ఇమిడ్చేసి, "ఫరవాలేదులే. నువ్వు నా స్నేహితురాలివి వృత్తి గర్వం కొద్దీ పొరపాటు చేసేవు- రియలైజ్ చేసి క్షమాపణ చెప్పడానికొచ్చేవు. నిన్ను క్షమించేసేను-' అన్నట్టు చాలా దయగా చూసి, "రావోయ్" అని మళ్ళీ ఒకసారి పిలిచింది.

రాజ్యం నా దగ్గరికి చెకప్‌కి వచ్చినట్లు కానీ, నెత్తురు పరీక్షగురించి కాని అతనికి తెలీదని అర్థం అయింది.

"అపాలజీ ఆయనముందు చెప్పాలన్నావ్‌గా" అన్నాను.

రాజ్యం తన తొందరపాటుకి చింతిస్తున్నట్లుగా "సారీ కమలా! పొరపాటై పోయింది. ఏమీ అనుకోకు. అప్పుడలా ఆవేశపడ్డాను. లోపల మాట్లాడుకుందాం. గారెలు మాడిపోతాయ్." అని నా చెయ్యి పట్టుకుని లోపలికి లాక్కుపోయింది.

"ఈ పువ్వులు నీ కోసం తెచ్చేను. తీసుకో." రాజ్యానికి జాజిపూలు చాలా యిష్టం. సంతోషించింది. అప్పటికప్పుడు నా కోసం అని సాంబారు చేసింది.

రాజ్యం అందరినీ ప్రేమిస్తుంది. కానీ- తను ప్రేమించేవారిలో ఏ మాత్రం లోపం కనిపించినా ముడుచుకుపోతుంది. తనకున్న నమ్మకాలు- తనకున్న ఆశయాలు- అందరికీ వుండాలని ఆశపడుతుంది. పదిహేనేళ్ళుగా కాపురం చేస్తున్న భర్త ఇరవై రోజులు టూర్ వెళ్ళి వస్తే క్రొత్త పెళ్ళి కూతురులా అతనికోసం ఇంత సంరంభం చేస్తున్న రాజ్యాన్ని తన భర్త-తనే అతని

## కథానాయకుడు

వీరు లవతరిస్తేనేగాని
విముక్తి లభించబోదని
బతికే జాతి స్థితి దుస్థితి
అన్నాడట కవి బెర్తోల్ట్ బ్రెఖ్
అది సెంట్‌పర్సెంట్ కరెక్ట్.
కావల్సింది వీరులుకాదు మొద్దబ్బాయీ
కార్యశూరులైన పామరులే నల్లమందు భాయీ
హక్కుల్ని కత్తుల్లా సానబెట్టిస్తే
మొక్కల్లా పాదిగట్టి పోదిజేస్తే
జీవితానికి చల్లని నల్లటి నీడ
అవసరం తప్పిన పోరాటాల దురంత క్రీడ.
ఏరు దాటాక తెప్ప తగలేసే
వీరుడు అదుపు తప్పిన రాకానే
కాడనీ పూజలందుకోడనీ వరమీడనీ
కాడి మెడపై పెట్టుకున్న సామాన్యుణ్ణి
రాచి రంపాన పెట్టక దిగిరాని ఏణ్ణాళ్ళ శని
లా 'చిరంజీవ చిరంజీవ!' అనుకోడని ఎ
లా నమ్మమంటావో నువ్వే చెప్పు!
జనం తన తనాన్ని వదులుకోక
జుట్టు పరాయి చేతి కందీక
తన కథలో కర్తగా నాయక పాత్ర ధరిస్తే
తన కష్టానికీ సుఖానికీ బాధ్యత స్వీకరిస్తే
వీరు లెందుకూ పీరు లెందుకూ తనకు?
కార్యం సఫలం చేసుకొమ్మంది తానే చివరకు.

— కె. వి. ఆర్.

సర్వస్వం అన్నట్లు బ్రతుకుతున్నాడనీ, అతడు సకల సద్గుణ సంపన్నుడని అతన్ని ఆరాధిస్తున్నరాజ్యాన్ని- ఆవిడ అమాయక ప్రపంచాన్ని— అందులో ఆవిడ సృష్టించుకున్న ఆనందాన్ని- ఎలా భగ్నం చేయగలను నేను! నేను కేవలం రాజ్యం డాక్టర్‌నే కాను- ఆవిడ స్నేహితురాలిని.

వంట చేస్తూ కబుర్లు చెప్తూనే వుంది. నిన్నటి టేబ్లేట్స్ వాడాక చాలా రిలీవ్ యిచ్చిందట. అసలు తనకి జనరల్ వీక్‌నెస్సే కానీ ఏ జబ్బూ లేదట ఏ జబ్బైనా వున్నా, అతన్ని చూడగానే ఎగిరిపోవాల్సిందేనట. బెంగుళూరులో అతను కొని తెచ్చిన మైసూర్ సిల్కు చీర, క్రొత్త హ్యాండ్‌బ్యాగ్, పువ్వులు, అన్నీ చూపించింది. చీర అద్భుతంగా వుందట. తన కేలాంటిది నచ్చుతుందో తనకన్న అతనికే బాగా తెలుసునట.

"నువ్వు టేబిల్ సిద్ధం చేస్తూ వుండు. నేను అతనితో కొంచెం మాట్లాడివస్తాను" అని వరండాలో కొచ్చాను.

"ఈ ఇరవై రోజుల్లో రాజ్యం చాలా చిక్కిపోయిందండీ. ఏదైనా టానిక్ వ్రాసివ్వండి." అన్నాడు ఆయన నన్ను చూస్తూనే.

"అవును సాయంత్రం ఓసారి రండి- రాజ్యం లేకుండా మీరే- కొంచెం మాట్లాడాలి-"

"ఎందుకనో?"

"అవసరం కనుకనే కదా!"

"తప్పకుండా వస్తాను-రాజ్యం సు సీగా కనిపిస్తోంది-" తనలో తనే మాట్లాడుకుంటున్నట్లుగా అన్నాడు.

అతను రాజ్యాన్ని గురించి బాగా శ్రద్ధ తీసుకుంటాడు. ఆవిడ అవసరాలన్నీ చూస్తాడు, జీతం అంతా చేతిలో పెట్టేస్తాడు. ఏం చేశావు. ఎలా చేసేవనడు ఎక్కడికి వెళ్ళేవు? ఎవరితో మాట్లాడవనడు పిల్లల గురించిన విషయాలన్నీ ఆవిడే చూస్తుంది. నిజానికి అతను ఇంట్లో వుండేది చాలా తక్కువ. వాళ్ళిద్దరూ అన్యోన్యంగా వుంటారని ప్రసిద్ధి- బంధువుల్లో, స్నేహితుల్లో, ఇరుగు పొరుగులో.

"సారీ రాజ్యం యివ్వాళ నీ ఏకాంతాన్ని పాడు చేస్తున్నాను. కాని నిన్ను యివ్వాళ కలుసుకోకుండా వుండలేక పోయేను. భోజనం చేస్తే కానీ వెళ్ళనివ్వవు కదా!" అన్నాను. ముప్పై అయిదేళ్ళ రాజ్యం యిరవై యేళ్ళ అమ్మాయిలా వుంది జడవేసుకుని వచ్చింది. రాజ్యం కళ్ళు స్వచ్ఛంగా, తెల్లగా మెరిసిపోతున్నాయి ఈ ఆరోగ్యం సంతృప్తి వలన వచ్చింది ఆ సంతృప్తి కొరవడినప్పుడు ముప్పై అయిదేళ్ళ రాజ్యం అరవై యేళ్ళ దానిలా వుంటుంది. అలాంటి వాళ్ళెందరో నేను యెరుగుదును అసంతృప్తికి ఆడవాళ్ళల్లో సెంటిమెంటల్‌గా ఆలోచించడం సగం కారణమేమో. అందుకే చాలామంది హిస్టీరికల్‌గా ప్రవర్తిస్తారు.

జీవిత సత్యాలను ధైర్యంగా ఎదుర్కోలేక మానసిక స్థైర్యాన్ని పోగొట్టుకుంటారు. బహూశా ప్రపంచజ్ఞాన శూన్యత వలన, అనుభవరాహిత్యం వలన కావచ్చు.

"సాయంత్రం తప్పకుండా రండి" అని అతనికి ఓ మారు హెచ్చరించేసి వచ్చేను.

వచ్చేడు అతను- రాజ్యం వాళ్ళాయన రాత్రి ఎనిమిదిన్నరకి మా ఇంటికి- రాజ్యం బ్లడ్ రిపోర్ట్ చూశేడు.

"ఇంటికి దూరంగా నెలకి పదిహేను రోజులు గడుపుతాం. ఆఫ్టరాల్ వుయ్ ఆర్ హ్యూమన్ బీయింగ్స్-సన్యాసులం కాలేం కదండీ!"

నేనేం మాట్లాడలేదు. అతనే మళ్ళీ:

"నేను చాలా జాగ్రత్తగా వుంటాను లాంటి విషయాల్లో. పొరపాటు జరిగిపోయిందన్నమాట."

"ఇది చాలా వరకు రాజ్యం మనస్థితి పైన ప్రభావం చూపే పరిస్థితి. మీకు తెలీదు! దయచేసి ఆవిడకి మరేదో జబ్బు అని కన్విన్స్‌చేసి నా దగ్గరకు ట్రీట్‌మెంట్‌కి పంపండి. నిజం చెప్పి దాని అహాన్ని చావుదెబ్బ కొట్టకండి."

అతను లేచాడు. "థాంక్యూ డాక్టర్. రేపు ఆవిణ్ణి తీసుకొస్తాను, మీరు తీసుకుంటున్న శ్రద్ధకి చాలాకృతజ్ఞతలు."

"తప్పదు సార్- నాకింకో న్యూరోటిక్ పేషెంట్‌ని పంపకండి. నేను కేవలం ఫిజిషియన్‌ని- సైకియాట్రిస్ట్‌ని కాను— అందుకని నా ముందు జాగ్రత్త నేను పడుతున్నాను- రాజ్యం నా స్నేహితురాలు కదా మరి."

అతను మెట్లుదిగి పోతున్నాడు- నేను తల ఎత్తే సరికే. ●

## ఔను నిజం !

ఇటలీవాసులు పావురాళ్ళను పెంచాలంటే తమకు యెటువంటి సందేహాస్పదమైన రాజకీయాలతోనూ ప్రమేయంలేదని రుజువు చేసుకోవాలి- రక్షణ శాఖ పావురాళ్ళు సమాచారం అందించడానికి అతి ముఖ్యమైన సాధనాలని విశ్వసిస్తోంది.

